సూర్య
18వ వసంతంలోకి..
నేటి దినపత్రిక
ఎన్టీఆర్ - కృష్ణా
సోమవారం 16 సెప్టెంబర్ 2024
పేజీలు 8

## మీలాద్ ఉన్ నబి శుభాకాంక్షలు



మీలాద్ అంటే జననం... నబి అంటే ప్రవక్త...

మహమ్మద్ ప్రవక్త జన్మదినమే మీలాద్ ఉన్ నబి

ఎల్లప్పుడు మంచి పనులు చేయాలని బోధించిన ప్రవక్త

వివరాలు 2లో...

విద్యాశాఖలో..

# ప్రక్షాళన పర్వానికి శ్రీకారం



■ కూటమి పెద్దల దగ్గరకు డీఈఓ కార్యాలయ పంచాయతీ ■ మంత్రి కొల్లు రవీంద్ర ప్రత్యేక దృష్టి పెట్టినట్లుగా వినికిడి

మచిలీపట్నం మేజర్ న్యూస్ : విద్యాశాఖలో ప్రక్షాళన పర్వానికి శ్రీకారం మొదలైంది. కూటమి పెద్దల దగ్గరకు డీఈఓ కార్యాలయ పంచాయతీ వెళ్లినట్లుగా తెలుస్తోంది. ఈ విషయమై రాష్ట్ర గనులు, మైనింగ్ ఎక్సైజ్ శాఖామంత్రి కొల్లు రవీంద్ర ప్రత్యేక దృష్టి పెట్టినట్లుగా వినికిడి. మంత్రి రవీంద్ర ప్రతినిధి ప్రత్యేకంగా డీఈఓ కార్యాలయంలో జరిగిన విషయాలు, జరుగుతున్న వాస్తవాలు, పరిణామాలు, అవకతవకలపై, వివరణ అడిగినట్లుగా తెలుస్తోంది. ఫారిన్ సర్వీస్ పోస్ట్ లు ఎన్ని? ఎంతమంది

వివరాలు 2లో

వరద బాధితుల కోసం 'దివీస్' యాజమాన్యం

## రూ.15 కోట్ల విరాళం



ఏపీకి నారా లోకేష్ ద్వారా రూ.5 కోట్లు

అక్షయ పాత్రకు రూ.5 కోట్లు, తెలంగాణ సీఎం 5 కోట్లు

దివిస్ ఎండీ మురళి దివి

వివరాలు 6లో

డ్వాక్రా సభ్యులకు

## అందుబాటులో లేని వీవోఏలు

ఉద్యోగం చేసే ఊరు ఒక చోట ఉండే ఊరు మరొక చోట

గ్రామాల్లో పురుషుల వీవోఏలుగా ఉండొచ్చా..?

నిమ్మకు నీరెత్తినట్లు వ్యవరిస్తున్న వెలుగు అధికారులు

గ్రామాల్లో డ్వాక్రా సభ్యులపై అధికార పార్టీ నాయకుల పెత్తనం ఏమిటి ?

6





అవాంఛనీయ సంఘటనలు జరగకుండా..

## ముందస్తు జాగ్రత్త చర్యలు

పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలి

కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

వివరాలు 2 లో



లంక గ్రామాలను

## పూర్తిస్థాయిలో ఆదుకుంటాం

త్వరలో పాములలంక వంతెన పనులు ప్రారంభిస్తాం

లంక గ్రామాలు పూర్వస్థితికి వచ్చేవరకు మీతోనే ఉంటా

ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా

వివరాలు 2లో..

(మొదటిపేజీ తరువాయి)



# మీలాద్ ఉన్ నబి శుభాకాంక్షలు

**మీలాద్ అంటే జననం... నబి అంటే ప్రవక్త...**

**మహమ్మద్ ప్రవక్త జన్మదినమే మీలాద్ ఉన్ నబి**

**ఎల్లప్పుడు మంచి పనులు చేయాలని బోధించిన ప్రవక్త**

**నందిగామ, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్:** ఇస్లాం మతంలో ఈద్ మిలాద్-ఉన్-నబీ పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఇస్లాం మతాన్ని స్థాపించిన చివరి ప్రవక్త ముహమ్మద్ పుట్టినరోజునే ఈద్ మిలాద్-ఉన్-నబీగా జరుపుకుంటారు. ఈ పండుగను మవ్లీద్ అని కూడా పిలుస్తారు, దీనర్థం అరబిక్‌లో పుట్టుక. మవ్లీద్ "వాలాద అనే పదం నుంచి ఉద్భవించింది, అంటే పుట్టడం అని అర్థం. అరబిక్‌లో "నబీ అనే పదానికి "ప్రవక్త" అని అర్థం. మొత్తంగా ఈద్ మిలాద్-ఉన్-నబీ అంటే "ప్రవక్త పుట్టిన పండుగ" అని అర్థం వస్తుంది. మిలాదున్నబి సందేశం అది అజ్ఞానాంధకారం లో కొట్టుమిట్టాడుతున్న అరేబియా ప్రాంతం. మచ్చుకైనా మనుషులలో మానవత్వం కానరాని ప్రాంతం. చిన్న చిన్న విషయాలపై తరతరాల వరకు కత్తులు దూసుకునే సమాజం అది. ఒక్కొక్క పురుషుడు అనేకమంది భార్యలను చేసుకుని తలాక్ ఇచ్చేసి, బజారులో అమ్మి వేసే వారిని నాలుగు వివాహాల వరకే కట్టడి చేశారు. పాప పుట్టగానే సజీవంగా పాతి పెట్టే పాషాణ హృదయం గల వారిని అమ్మాయిలను సాకే వారుగా, విద్యాబుద్ధులు నేర్పించేవారుగా శిక్షణను ఇచ్చారు. స్త్రీకి ఆస్తిలో హక్కు కల్పించారు. మానవులందరూ ఆదం సంతానమని అందరూ పరస్పరం సోదరులని అంతర్జాతీయ సౌభ్రాతృ త్వాన్ని నెలకొల్పారు. తాను కోరుకునేది ఇతరులకు కోరాలని ఉద్బోధించారు. మీరు పళ్ళుఫలాలు తెచ్చుకుంటే పొరుగు వారికి కూడా ఇవ్వండి, ఒకవేళ ఇవ్వలేని పరిస్థితి ఉంటే మీరు తిన్న పళ్ళతొక్కలను వారికి కనిపించకుండా పారవేయండి అన్నారు కారుణ్యమూర్తి ముహమ్మద్ స. ఇంట్లోకి ప్రవేశించేటప్పుడు భార్యకు, స్త్రీలకు సలాం చేయాలని ఆదేశించి పురుషాహిక్యత అహంకారాన్ని అణచివేశారు. మీరు ఏది తింటారో మీ నౌకరులకు అదే పెట్టండి. మీరు ఎలాంటి దుస్తులు ధరిస్తారో అలాంటి దుస్తులే వారికి ధరింప జేయండి అధిక భారాన్ని వారిపై మోపకండి, మీరు ఉపయోగించే పశువులకు కడుపునిండా మేత వేయండి అనవసరంగా ఏ ప్రాణిని హతమార్చకండి. ఒక వ్యక్తిని హత్య చేస్తే యావత్ ప్రపంచాన్ని హత్య చేసినట్లే. ఒక వ్యక్తిని రక్షిస్తే ప్రపంచాన్ని రక్షించినట్లేనని ప్రబోధించారు. వడ్డీని, సారాయిని నిషేధించారు. అజ్ఞాన కాలపు దురాచారాలన్నిటిని నేను అంతం చేస్తున్నానని ప్రకటించారు దురాచారాలు చేసేవారు నరకానికి వెళ్తారని హెచ్చరిస్తూ సదాచారాలు చేసేవారు స్వర్గానికి వెళ్తారనే శుభవార్తను అంతిమ దైవ ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇచ్చారు.

## అర్ధరాత్రి వేళ అక్రమ వాహనాలు సీజ్



**నూజివీడు, మేజర్ న్యూస్ :** నూజివీడు మండలం సిద్ధార్థ నగర్ తండాలో ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత అక్రమంగా మట్టిని తరలిస్తున్న వాహనాలను రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. జిల్లాస్థాయి ఉన్నతాధికారుల



ఆదేశంతో స్థానిక రెవెన్యూ అధికారులు సిద్ధార్థనగర్ తండాలో అక్రమంగా మట్టి తరలిస్తున్న సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. అక్కడే ఉన్నా ఒక లారీ, ప్రోక్లైన్ లను సీజ్ చేసి పోలీసులకు అప్పగించారు. అక్రమం మట్టి తరలింపు సంఘటనకు సంబంధించి ఒక లారీ తప్పించుకు వెళ్లినట్లు రెవెన్యూ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సంఘటనపై గ్రామంలోని కొందరు రాజకీయ నాయకులు రెవెన్యూ అధికారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతామని బెదిరిస్తున్నట్లు రెవెన్యూ అధికారులు విచారం వ్యక్తం చేస్తున్నారు.

# విద్యాశాఖలో ప్రక్షాళన పర్వానికి శ్రీకారం



(మొదటిపేజీ తరువాయి)

ఉపాధ్యాయులు డెప్యూటేషన్ల పేరుతో ఏళ్ల తరబడి డీఈఓ కార్యాలయంలో పనిచేస్తున్నారు? వైసీపీ ప్రభుత్వ హయాంలో వారికి అనుకూలంగా ఉన్న ఉపాధ్యాయులకు పదోన్నతుల వడ్డన జరిగిందని, పదోన్నతుల ప్రక్రియ సీనియారిటీ ప్రకారం న్యాయబద్ధంగా జరగలేదని, ఒక ఉపాధ్యాయుడు కోర్టును ఆశ్రయించి, పోరాటం చేసి, పదోన్నతులు పొందిన వారిని రివర్షన్ చేయించేలాగా, రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం నుండి ఉత్తర్వులు తెచ్చుకోవడం జరిగిందని ఉపాధ్యాయ సంఘాలు అంటున్నాయి. మచిలీపట్నం, గుడివాడ, కార్పొరేషన్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు రివర్షన్ ఇవ్వాలని కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. దానిని అనుసరించి, మచిలీపట్నం, గుడివాడ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్లలో పదోన్నతుల పై సంబంధిత డీఈవోలు రివర్షన్ చేశారు.కానీ కృష్ణా జిల్లా మచిలీపట్నంలో న్యాయబద్ధంగా పదోన్నతులు జరగలేదని ఉపాధ్యాయులు వాపోతున్నారు. ఇంకా కొంతమంది అనర్హులైన ఉపాధ్యాయులకి వారి ప్రొబేషన్ పీరియడ్ పూర్తికాకుండానే అక్రమంగా పదోన్నతులు పొందినట్లుగా ఉపాధ్యాయులు తెలియజేస్తున్నారు. రివర్షన్ పొందిన ఉపాధ్యాయులు డి ఈ ఓ కార్యాలయాన్ని ప్రసన్నం చేసుకొని వారు రివర్షన్ పొందకుండా అదే స్థానంలో కొనసాగే లాగా పట్టు సాధించారని ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి. రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో పదోన్నతుల ప్రక్రియ పూర్తి అయినప్పటికీ, కృష్ణాజిల్లాలో మాత్రం పదోన్నతుల ప్రక్రియ ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారయింది. వైసీపీ ప్రభుత్వం మారి కూటమి ప్రభుత్వం ఏర్పడినా,పనులు మాత్రం నత్త నడకనే సాగుతున్నాయని, ఉపాధ్యాయులు లబోదిబో మంటున్నారు. జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు కూడా సకాలంలో ప్రమోషన్ల ప్రక్రియ ఊపందుకోక పోవడానికి ప్రధాన కారణం ఏళ్ల తరబడి డి ఈ ఓ కార్యాలయంలో ఫారిన్ సర్వీస్ పై పని చేస్తున్న ఉపాధ్యాయుడే దీనికి ప్రధాన కారణం అని, జిల్లాలోని వివిధ ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి. జిల్లాలో కొన్ని పాఠశాలల్లో ఒకరిద్దరు ఉపాధ్యాయులు డిఈఓ కార్యాలయాన్ని ప్రసన్నం చేసుకుని ఏళ్ల తరబడి, వారు పని చేస్తున్న పాఠశాలకు వెళ్లకుండా కాలయాపన చేస్తూ కాలక్షేపం చేస్తున్నారని వినికిడి. డి ఈ ఓ కార్యాలయంలో జరుగుతున్న ఈ పరిణామాలు పూర్తిగా ప్రభుత్వ పెద్దల దృష్టికి వచ్చినట్లుగా తెలుస్తోంది. డీఈఓ, ఉప విద్యాశాఖ అధికారి కార్యాలయాల్లో ఫారిన్ సర్వీసులు అక్రమ డిప్యూటేషన్ల పై కూటమి ప్రభుత్వం కొరడా ఝులిపిస్తుందని తెలుస్తోంది.

**నిమజ్జనాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా..**

# ముందస్తు జాగ్రత్త చర్యలు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా అధికారులను ఆదేశించారు. ఆదివారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అధికారులు, క్షేత్రాధికారులు, పోలీసు అధికారులతో గణేష్ నిమజ్జనం ఏర్పాట్లపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పలుచోట్ల గణేష్ నిమజ్జనం జరగబోతున్నదని అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. ఆకతాయి పిల్లలతో గొడవలు జరగకుండా శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జనం జరిగే ప్రదేశాల్లో ముఖ్యంగా మంగినపూడి, తాళ్లపాలెం సత్రయపాలెం, పెదపట్నం ఘంటసాల మండలం శ్రీకాకుళం తదితర ప్రాంతాల్లో ప్రమాదవశాత్తు ఎవరు తప్పిపోకుండా గజ ఈతగాళ్లను, పడవలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అంతేకాకుండా మంగినపూడి తాడిగడప వంటి ప్రదేశాలలో చీకటి లేకుండా ఫ్లడ్లైట్లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్లో జిల్లా పోలీసు అధికారి ఆర్.గంగాధర్ రావు, డిపిఓ నాగేశ్వర నాయక్,జిల్లా మత్స్యశాఖ అధికారి చంద్రశేఖర్, అగ్నిమాపక అధికారి ఏసురత్నం, డిఎస్పీలు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# లంక గ్రామాలను పూర్తిస్థాయిలో ఆదుకుంటాం





**త్వరలో పాములలంక వంతెన పనులు ప్రారంభిస్తాం**

**లంక గ్రామాలు పూర్వస్థితికి వచ్చేవరకు మీతోనే ఉంటా**

**ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా**

**పామర్రు సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ :** తోట్లవల్లూరు మండలం పాములలంక గ్రామస్తులకు దీర్ఘకాల సమస్యగా ఉన్న వంతెన నిర్మాణానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నట్లు పామరు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. తోట్లవల్లూరు - పాముల లంక గ్రామాల నడుమ కృష్ణా నదిపై కాజ్ వే నిర్మించాలని పాములలంక గ్రామస్తులు ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వాలను, అధికారులను కోరుతున్నారు. అయినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో వరదలు వచ్చినప్పుడల్లా పాములలంక గ్రామస్తులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల సంభవించిన వరదల కారణంగా ఆ గ్రామ ప్రజలు పడవలపై తోటవల్లూరు గ్రామానికి వచ్చి పునరావాస కేంద్రాల్లో ఉండవలసిన పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితులలో ఆ గ్రామాన్ని సందర్శించిన స్థానిక శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజాకు ప్రజలు తమ సమస్య తీవ్రతను విన్నవించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ వంతెన నిర్మాణానికై ఇప్పటికే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకు వెళ్లానని, ఆయన సానుకూలంగా స్పందించి అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో పామర్రు లో జరిగిన బహిరంగ సభలో ఈ వంతెన నిర్మాణం పూర్తి చేస్తామని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గ్రామస్తులకు ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ నేపథ్యంలోనే 43 కోట్ల రూపాయల అంచనాలతో ఈ వంతెన నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నామని పేర్కొన్నారు. దీనికి సంబంధించి ఇటీవలనే అధికారుల బృందం డ్రోన్ సర్వే కూడా నిర్వహించారని, త్వరలోనే వంతెన నిర్మాణానికి అంకురార్పణ చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలకు సేవ చేసేందుకు తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని, ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే వరదలు వచ్చినప్పుడల్లా విద్యుత్తు లైన్లు దెబ్బ తినడంతో తీవ్రఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఈసందర్భంగా ఆయన దృష్టికి తీసుకురాగా విద్యుత్ టవర్లు ఏర్పాటు చేసేందుకు అధికారులతో మాట్లాడి ఏర్పాటచేస్తానని హామీ ఇచ్చారు. లంక గ్రామాల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించడమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు నిత్యవసర సరుకులు కాస్మోటిక్స్ లను ఎమ్మెల్యే కుమార్ రాజా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు తోట్లవలూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు వీరపనేని శివరాం, లుక్కా రేణుక రావు,పార్టీ నాయకులు వీరంకి వెంకట గురుమూర్తి, నెక్కలపు మురళి, కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, వల్లూరుపల్లి గణేష్, పాముల శ్రీనివాసరావు, పాముల ప్రకాశరావు, పాముల కోటేశ్వరరావు, వీరంకి పరుశురాం, వల్లూరు రాంబాబు, దేవరపల్లి అనిల్, వీరంకి వరహాలరావు, కళ్ళం వంశీకృష్ణారెడ్డి,చక్క ఉదయ్ భాస్కర్, గోళ్ళ శివ, నీలాపు సురేంద్ర, డొక్కు శివ తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకుంటుంది





**పామర్రు సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ :** కృష్ణానదికి సంభవించిన వరద కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆదుకుంటుందని పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. ఆదివారం తోట వల్లూరు మండలంలోని వల్లూరు పాలెం గ్రామ శివారు కాళింగదిబ్బ, రొయ్యూరు గ్రామసభ శివారు తోడేలుదిబ్బ గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఇటీవల కృష్ణా నదికి వచ్చిన వరదల కారణంగా నష్టపోయిన పంటలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయా గ్రామాల్లో రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నష్టపోయిన వరి పంటకు ఎకరానికి పదివేల రూపాయలు చొప్పున ఇస్తామని ఇప్పటికే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారని వాణిజ్య పంటలకు సంబంధించి ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. ప్రభుత్వ నిర్ణయం వెలుబడిన వెంటనే నష్టపోయిన రైతాంగానికి పూర్తిస్థాయిలో పరిహారం అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే ఆయా గ్రామాల్లో వరద కారణంగా నష్టపోయిన బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు కాస్మోటిక్స్ ను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు వీరంకి వెంకట గురుమూర్తి, లుక్క రేణుక రావులతోపాటు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# నెలాఖరిలోగా ఫ్రీ హోల్డ్ భూముల రికార్డుల పరిశీలన పూర్తి చేయాలి






**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఈనెలాఖరిలోగా ఫ్రీ హోల్డ్ భూముల రికార్డుల పరిశీలన కార్యక్రమం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లును రాష్ట్ర రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి ఆర్ పి సిసోడియా ఆదేశించారు. ఆదివారం ఉదయం ముఖ్య కార్యదర్శి సీసీఎల్ఏ జి జయలక్ష్మి తో కలసి రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్లతో ఫ్రీ హోల్డ్ భూములపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాల వారిగా సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ ఫ్రీ హోల్డ్ భూముల పరిశీలన కార్యక్రమాన్ని వేగవంతం చేసి ఈనెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. పరిశీలన పూర్తయ్యాక లోటు పాట్లు ఏమైనా ఉంటే ప్రభుత్వ నిర్ణయం మేరకు తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ జిల్లాలో 682 ఎకరాలు ఫ్రీహోల్డ్ భూములుగా గుర్తించామని, అందులో ఇప్పటివరకు 11.9 ఎకరాలు రిజిస్ట్రేషన్ జరిగిందని, 142 ఎకరాల మేరకు రికార్డులను పరిశీలన చేశామని వివరించారు. మిగిలిన భూములకు సంబంధించిన రికార్డులను ఒక వారంలోగా పూర్తి చేస్తామని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ కలెక్టరేట్ భూ విభాగం పర్యవేక్షకులు నెల్సన్ పాల్ తదితరులు పాల్గొన్నారు.



## 4 తులాల బంగారు గొలుసు చోరీ

### వృద్ధ వాహనదారులను ఆపి మెడలో గొలుసు లాక్కెళ్లిన గుర్తుతెలియని దొంగలు

**వత్సవాయి,సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ :** మండలంలో భీమవరం గ్రామ పెద్దకాలువ సమీపంలో జగ్గయ్యపేట నుండి పనులు ముగించుకొని భీమవరం గ్రామం వస్తున్న టీవీఎస్ మోపెడ్ ను గుర్తు తెలియని వ్యక్తులు ఆపి ఈ దారి ఎటు వెళ్తుందని ఒకరు మాట్లాడుతుండగా మరొకరు మోపెడ్ వెనుక కూర్చున్న వృద్ధ మహిళ మెడలోని బంగారు గొలుసును (సుమారు 4 తులాలు) లాక్కెల్లడం జరిగింది. బాధిత వృద్ధ మహిళ క్రింద పడటం వల్ల గొలుసు లాగేటప్పుడు మెడ మీద గాయం అయినట్లు వారు తెలిపారు. ప్రక్కన ఉన్న వెంచర్ నుండి హైవే వైపుకు దొంగలు పారిపోయారని వారు తెలిపారు. గొలుసు చోరీ సమాచారంను అందుకున్న వెంటనే రంగంలోకి దిగిన జగ్గయ్యపేట సీఐ జానకిరామ్, స్థానిక ఎసై ఉమామహేశ్వరావు విచారణ చేపట్టి కేసు నమోదు చేయడం జరిగింది.

## మిలాదున్నబి పండుగను పురస్కరించుకొని సోమవారం మీకోసం కార్యక్రమం రద్దు




మచిలీపట్నం మేజర్ న్యూస్ : రేపు అనగా సోమవారం మిలాదున్నబి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే మీకోసం కార్యక్రమం తాత్కాలికంగా రద్దు చేయబడింది. కావున ప్రజలందరూ గమనించవలసిందిగా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు పత్రికా ముఖంగా తెలియజేశారు.

## క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ లిమిటెడ్ నుంచి ప్రొక్లెయిమ్ ఎక్స్‌ట్రా క్రిమిసంహారక మందు విడుదల

**గుంటూరు మేజర్ న్యూస్ :** మొక్కజొన్న, సోయాబీన్ పంటల కోసం ప్రత్యేకంగా రూపొందించిన తాజా పురుగు మందు ప్రొక్లెయిమ్ ఎక్స్‌ట్రాను ప్రముఖ వ్యవసాయ రసాయన సంస్థ క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ లిమిటెడ్ విడుదల చేసింది. ప్రొక్లెయిమ్ ఎక్స్‌ట్రా అన్ని రకాల గొంగళి పురుగుల నుండి ముఖ్యంగా ఫాల్ ఆర్మీ వార్మ్ (కత్తెర పురుగు), స్పోడోప్టెరా (పొగాకు లద్దె పురుగు) నుండి సమర్థవంతమైన రక్షణను అందించడానికి రూపొందించబడింది. ఇది దీర్ఘకాలిక పంట భద్రతను నిర్ధారిస్తుంది. పంట కాలంలో గరిష్ట దిగుబడిని పొందడానికి రైతులకు సహాయపడుతుంది. ఈ వినూత్న పరిష్కారం పంట ఆరోగ్యం, ఉత్పాదకను పెంచడానికి రైతులకు దోహదపడుతుంది.






## స్వచ్ఛ చల్లపల్లి స్ఫూర్తిదాయకం

**చల్లపల్లి, సెప్టెంబరు 15, మేజర్ న్యూస్ :** స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమం స్ఫూర్తిదాయకం అని చల్లపల్లి సీఐ కె. ఈశ్వరరావు అన్నారు. 3234 రోజులుగా నిర్విరామంగా జరుగుతున్న స్వచ్ఛ సేవాయజ్ఞంలో ఆదివారం ఆయన పాల్గొన్నారు. స్వచ్ఛ కార్యకర్తలతో కలిసి పనులుచేశారు. హైవే పక్కనే మొక్కను నాటారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమంలో పాల్గొని కార్యకర్తలతో కలిసి సేవలందించటం సంతోషాన్ని కలిగించిందన్నారు. వీలు కుదిరినప్పుడల్లా స్వచ్ఛకార్యక్రమంలో పాల్గొంటానని తెలిపారు. డీఆర్కే దంపతుల ఆధ్వర్యంలో పదేళ్లుగా స్వచ్ఛసేవలు కొనసాగించటం సామాన్యమైన విషయం కాదన్నారు. వైద్యదంపతుల గొప్పతనం, స్వచ్ఛ కార్యకర్తల నిర్విరామ కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, స్వచ్ఛ చల్లపల్లి సారధులు డాక్టర్ డిఆర్ కె.ప్రసాద్, డాక్టర్ పద్మావతిలు, పలువురు ప్రముకులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను చెల్లింపుదారులకు విజ్ఞప్తి

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోని ఆస్థి పన్ను బకాయిదారులు అందరు తమ తమ ఆస్థి పన్ను, కుళాయి చార్జీలు, డ్రైనేజి చార్జీలు, వాటర్ మీటర్ చార్జీలు, ఖాళీ స్థలముల పన్నులను ఈ అర్ధ సంవత్సరం ది.30-09-2024 లోపు చెల్లించి నగరాభివృద్ధికి సహకరించవలసినదిగాను, తదుపరి విధించబడు పెనాల్టి నుండి ఉపశమనం పొందవలసినదిగా కోరడమైనది. ప్రజల సౌకర్యార్థం విజయవాడ నగరపాలక సంస్థ పరిధి లోని 3 సర్కిల్ కార్యాలయములలోను, విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం లోను ఉదయం 8.00 గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు అన్ని శెలవు దినములలో కూడా తెరచి ఉంచబడును.

## కొప్పాకుల ప్రణీత్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నిమజ్జనం



**నందిగామ, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్:** పట్టణంలో విజయ టాకీస్ సెంటర్ పాత పోస్ట్ ఆఫీస్ వద్ద కొప్పాకుల ప్రణీత్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ నిమజ్జన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. గత తొమ్మిది రోజులుగా ప్రత్యేక పూజలతో, సాంప్రదాయ బద్ధంగా ఘనంగా అలంకరణ కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం రాత్రి రాత్రి డప్పు వాయిద్యాలతో, మహిళల కోలాటం, భారీ బాణాసంచాతో, టిడిపి శ్రేణుల ఉత్సాహంతో సందడిగా నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు. ఈ ర్యాలీలో పూలతో డెకరేషన్ చేసిన ఎన్టీఆర్ విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు కొప్పాకుల (ఏ వన్) శ్రీనివాసరావు, వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు, టీం కొప్పాకుల ప్రణీత్ యూత్ సభ్యులు, తెలుగు యువత, స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కంఠమనేని చరిత అన్నప్రాసన వేడుక



**నందిగామ, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్:** పట్టణంలో నెహ్రు నగర్ కమ్మ కళ్యాణ మండపంలో ప్రముఖ టిడిపి నాయకులు కంఠమనేని రవికిరణ్ ద్వితీయ కుమార్తె చరిత అన్నప్రాసన వేడుక ఆదివారం ఘనంగా నిర్వహించారు. బంధు మిత్రుల సమక్షంలో వేడుక కార్యక్రమం సందడిగా నిర్వహించారు. మండపం అంతా తెలుగుతనం ఉట్టిపడేలా డెకరేషన్,మ్యాజిక్ షో, చిన్నారుల ఆటలు పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కంఠమనేని హరి కిరణ్ యామిని దంపతులు, కుటుంబ సభ్యులు కంఠమనేని శారద, వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు, పట్టణ ప్రముఖులు పాల్గొని చరితకు అక్షంతలు వేసి చరితను ఆశీర్వదించారు.



## కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో
# పాల పొంగళ్ల సమర్పణ



### అశేష సంఖ్యలో హాజరైన భక్తులు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణా జిల్లా, గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో ఆదివారం సంధర్భంగా అమ్మవారిని సుమారు 15,000 మంది భక్తులు దర్శించుకొని, పాలపొంగళ్ళు సమర్పించి మొక్కుబడులు తీర్చుకొన్నారు. దేవస్థానానికి విచ్చేసిన భక్తులకు ఏ విధమైన అసౌకర్యములు కలగకుండా అమ్మవారి దర్శనం చేసుకొనుటకు వీలుగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు ఏర్పాట్లను దగ్గరుండి పరిశీలించారు.

## పోలంపల్లి మున్నేరు డ్యాం నుండి
# సాగునీరు వదిలిన శ్రీరాం తాతయ్య



**వత్సవాయి సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిని విపరీతంగా గండ్లు పడ్డ మున్నేరు కాల్వకి యుద్ధ ప్రాతిపదికన గుత్తేదారులని పిలిపించి పనులు అప్పజెప్పిన సంగతి విదితమే.సదరు పనులను స్వయంగా అనేక సార్లు పరీశీలిస్తూ ఇటు అధికారులకు, గుత్తేదారులకు ఎప్పటికప్పుడు పనులు త్వరగా కావాలని వారికి ఆదేశాలు జారీ చేస్తూ నిరంతరం పర్య వేక్షణ చేస్తూ గండ్లు పూడ్చుడమే కాక కాల్వలో పేరుకు పోయిన మేటని తీయించి ఏటి లాకులకు అడ్డు పడ్డ దుంగలు, పొదలు, చెత్త తీయించి రైతాంగం ఆందోళన చెందుతున్నారని అత్యంత వేగంగా పనులు చేయిస్తూ శాసనసభ్యులు శ్రీరాం తాతయ్య ఆదివారం సాయంత్రం 4 గంటలకు వత్సవాయి మండలం పోలంపల్లి మున్నేరు డ్యాం నుండి వివిధ హోదాల్లో ఉన్న నాయకులు రైతులు కార్యకర్తలు అధికారులతో కలిసి సాగునీరు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, వివిధ గ్రామాల నాయకులు, రైతులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు. ఇంత త్వరగా పనులు పూర్తి చేయిస్తూ నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే తాతయ్యకి రైతులు, కార్యకర్తలు, ప్రజలు అభినందనలు తెలిపారు.

# సాంబశివరావు మాస్టారుకు లయన్స్ క్లబ్ సన్మానం



**చల్లపల్లి, మేజర్ న్యూస్:** డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న చల్లపల్లి రాజా కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్, లయన్ల క్లబ్ జిల్లా ప్రముకులు టి.సాంబశివరావును చల్లపల్లి లయన్ క్లబ్ ప్రతినిధులు సన్మానించారు. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు రాయపాటి రాధాకృష్ణ, కస్తూరి వెంకట వరప్రసాద్, కోశాధికారి ముమ్మనేని నాని, పెద్దలు నర్రా సాయిబాబు, ఎ.ఎ. భాషా, వరదా హరిగోపాల్, ఎంవి. కృష్ణారావు, కంఠంనేని సుధాకరరావు, ఉప్పల సాంబశివరావులు పురస్కార గ్రహీత సాంబశివరావును పూలమాలలు, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.

# అమరావతి కంటి హాస్పిటల్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం





**పెనుగంచిప్రోలు సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్:** ఆదివారం తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో అమరావతి కంటి హాస్పిటల్ విజయవాడ వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించి కంటి చుక్కల మందులు, కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ & దేవస్థాన కార్యనిర్వాహణాధికారి జి.వి.డి.ఎన్ లీలా కుమార్, దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ జంగాల శ్రీనివాసరావు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. పెనుగంచిప్రోలు గ్రామంలో మొత్తం 150 మందికి పరీక్షలు చేయగా వీరిలో 30 మందికి కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. 40 మందికి ఆపరేషన్ కొరకై విజయవాడ హాస్పిటల్ కు రిఫర్ చేశారు. విజయవాడలోని అమరావతి కంటి హాస్పిటల్ మేనేజ్మెంట్ స్వరూప్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ ఇంజనీర్ డి వైకుంఠరావు, ఏఈ రాజు, అరవిందు, పాలకమండలి సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# వరద బాధితులను అన్ని విధాలా ఆదుకుంటాం





**జగ్గయ్యపేట రూరల్ సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్:** జగ్గయ్యపేట మండలం, రెడ్డినాయక్ తండా,రావిరాల గ్రామాల్లో వరద ముంపు ప్రాంతంలో గ్రామస్తులు, నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పర్యటించి ఇంటింటికి తిరుగుతూ, దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వరదల కారణంగా జరిగినటువంటి నష్టాన్ని శ్రీరాం తాతయ్యకి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ వరద ముంపు బాధితులను అన్ని విధాల ఆదుకుంటామని అన్నారు. వరద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇవ్వాల్సిన పరిహారం పై అధికారులు నివేదిక రూపొందించారని అర్హులైన వారందరికీ నష్టపరిహారం అందిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, గ్రామ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కామ్రేడ్ సీతారాంకి ఘన నివాళులర్పించిన సీపీఎం పార్టీ

**వత్సవాయి, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో సీతారాం ఏచూరికి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు సిహెచ్.హనుమంతరావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ఉద్యమ నేతగా, ఉత్తమ పార్లమెంటేరియన్ గా నేటి రాజకీయాలకు ఆదర్శ నేతగా భారత కమ్యూనిస్ట్ పార్టీ మార్క్సిస్టు యోధుడుగా, సమసమాజ స్థాపన కోసం అహర్నిశలు శ్రమించిన నిడారంబరుడు గా, అజాతశత్రువుగా, భారతదేశ మార్క్సిస్టు మేధావి తుది శ్వాస వరకు విప్లవం కోసం పనిచేసిన నిరంతరం ఉద్యమ విద్యార్థి కార్మిక కర్షక నిరుపేదల విముక్తి కై పోరాడి అశువులు బాసిన విప్లవ యోధుడుగా భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ మార్క్సిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతి భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటని, ఏచూరి ఆశయ సాధనను ముందుకు తీసుకెళ్లడం ఆయనకి మనం ఇచ్చే ఘనమైన నివాళులు అని ఆయన అన్నారు. అనంతరం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తమ్మినేని రమేష్ మండల కమిటీ సభ్యులు బి.రాము, పి.కోటేశ్వరరావు, గంగుల వెంకటేశ్వర్లు, ఏసు పోగు వెంకటరత్నం, కూరపాటి వెంకటేశ్వర్లు, పెంటి వెంకయ్య,కరిసే రత్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న బావిశెట్టి రమేష్




**చల్లపల్లి, సెప్టెంబరు 15, మేజర్ న్యూస్ :** చల్లపల్లి మండలం కొత్తమాజేరుకు చెందిన లయన్ డాక్టర్ బావిశెట్టి రమేష్ రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ఎంఈడీ ప్రాస్పరిటీ అసోసియేషన్ (ఏపీఎంపీఏ) ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు 2024 కార్యక్రమంలో బావిశెట్టి రమేష్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో సత్కరించారు. రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ డి.దేవానందరెడ్డి, యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబు, నాగార్జున యూనివర్శిటీ ప్రొఫెసర్ స్వరూపరాణి, కృష్ణాయూనివర్శిటీ బీఓఎస్ డాక్టర్ శైలజ, సిద్దార్థ కాలేజీ ప్రిన్సిపాల్ శేషశ్రీ తదితరులు పాల్గొని డాక్టర్ బావిశెట్టి రమేష్ సన్మానించారు. రమేష్ గుంటూరు ఆర్వీఆర్ఆర్ కాలేజ్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పనిచేస్తున్నారు.

# ప్రజా సమస్యలు తీర్చడమే మంత్రి కొల్లు రవీంద్ర లక్ష్యం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని ప్రజల సమస్యలు స్వయంగా అడిగి తెలుసుకుని, ఆ సమస్యలను తీర్చే విధంగా మంత్రి కొల్లు రవీంద్ర కృషి చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం నగర అధ్యక్షుడు, ఎండి ఇలియాస్ పాషా అన్నారు. ఆదివారం మచిలీపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎండి ఇలియాస్ పాషా మాట్లాడుతూ.సోమవారం ఉదయం 9 గంటల నుండి మచిలీపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా సమస్యల అర్జీలను మంత్రి కొల్లు రవీంద్ర ఉదయం 9 గంటల నుండి స్వయంగా తీసుకుంటారని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మచిలీపట్నం నియోజకవర్గం ప్రజలందరినీ కోరారు. ప్రజా సమస్యలు మంత్రి కొల్లు రవీంద్ర స్వయంగా తెలుసుకుని వారి సమస్యను పరిష్కరించే విధంగా అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మచిలీపట్నం నియోజకవర్గంలో స్వయంగా మంత్రి కొల్లు రవీంద్ర ప్రజా దర్బార్ ద్వారా అర్జీలను తీసుకుని ఎన్నో అర్జీలను పరిష్కరించి ప్రజల సమస్యలను తీర్చిన నాయకుడు కొల్లు రవీంద్ర అన్నారు.సోమవారం జరిగే ప్రజా దర్బార్‌లి కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి, పిప్పళ్ళ వెంకట కాంతారావు, 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పి. వి. ఫణి కుమార్, టిడిపి నాయకులు, నల్లారి మురళీకృష్ణ, వాటాల ఏడు కొండలు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థుల కుటుంబాలను ఆదుకునేందుకు

# ప్రైవేటు యాజమాన్యాలు ముందుకు రావడం హర్షణీయం

## ఎమ్మెల్యే వర్ల పామర్రు



**సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ :** వరద బాధితులను ఆదుకునేందుకు ప్రైవేటు పాఠశాలలు సైతం ముందుకు రావడం హర్షణీయమని పామర్రు శాసన సభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. విద్యార్థుల ఫీజులతో పాఠశాల నడుపుతున్న యాజమాన్యం ఆ విద్యార్థుల కుటుంబాలు ఇబ్బందుల పాలైనప్పుడు వారిని ఆదుకునేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఉయ్యూరులోని అమరవాణి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ యాజమాన్యం తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కుటుంబాలకు నిత్యవసర వస్తువులను అందజేశారు. ఇటీవల సంభవించిన కృష్ణానది వరదల కారణంగా తోట్లవల్లూరు మండలం పాముల లంకలో ముంపుకు గురైన బాధిత కుటుంబాలను వారు ఆదుకున్నారు. ఈ గ్రామం నుండి దాదాపు 30 మంది విద్యార్థులు అమరవాణి పాఠశాలలో చదువుతుండగా ఆ విద్యార్థుల కుటుంబాలకు నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి.నాగరాజు మాట్లాడుతూ తమ విద్యార్థుల కుటుంబాలు పడుతున్న ఇబ్బందులను గమనించి సుమారు రూ. 30వేల విలువ కలిగిన 17 రకాల నిత్యావసర వస్తువులను ఆ కుటుంబాలకు తమ బాధ్యతగా అందజేశామన్నారు. ప్రభుత్వం అందించిన నిత్యావసరాలను మినహాయించి మిగిలిన సామాగ్రిని అందజేసినట్లు నాగరాజు తెలిపారు.



## అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్‌కు సరుకుల పంపిణీ

**నందిగామ, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ :** నందిగామ,కంచికచర్ల, చందర్లపాడు మండలంలో అంగన్వాడి వర్కర్ అండ్ హెల్పర్ యూనియన్ (సిఐటియు )ఆధ్వర్యంలో 64 మందికి 10 రకాల సరుకులు పంపిణీ చేశారు. పెండ్యాల గ్రామంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న అంగన్వాడి వర్కర్ అండ్ హెల్పర్ లకు నందిగామ ప్రాజెక్ట్ కమిటీ వారి సహకారంతో 64 మందికి పది రకాల సరుకులు పంపిణీ చేయడం జరిగిందని అంగన్వాడీ వర్కర్ అండ్ హెల్పర్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. సి. హెచ్ సుప్రజా, సిఐటియు జిల్లా కార్యదర్శి కె. గోపాల్, సిఐటియు జిల్లా నాయకులు ఎం. సోమేశ్వరావు, అంగన్వాడి వర్కర్ యూనియున్ నందిగామ ప్రాజెక్టు కార్యదర్శి కోల్లి సరళ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండ్యాల ఇతర ప్రాంతాల్లో వరద ప్రభావిత ప్రాంతంలో ఉన్న అంగన్వాడి వర్కర్ అండ్ హెల్పర్స్ కు సరుకులు పంపిణీ చేయడం జరిగిందని వారు అన్నారు. ప్రభుత్వం వరద ప్రాంతంలో ఉన్న వారిని ఆదుకోవాలని ఇంటింటి సర్వే చేసి బాధితులను ఆదుకోవాలని కోరారు. ప్రధానంగా అంగన్వాడి సెంటర్స్ వరద తాకిడికి ముంపుకు గురయ్యాయని వాటి మూలంగా వారికి నందిగామ ప్రాజెక్టు కమిటీ అంగన్వాడి వర్కర్ యూనియన్ వారికి సహాయం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నందిగామ ప్రాజెక్టు కమిటీ సభ్యులు ఐలుపోగు వెంకట్రావమ్మ, మహాలక్ష్మి, వేణు, సుజాత, ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్, ప్రజా సంఘాల నాయకులు వి.రవిశేఖర్, లెనిన్, ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీలో గల నీటిని తొలగించి బాధితులను ఆదుకోవాలి




**జగ్గయ్యపేట రూరల్ సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ :** వరదలు వచ్చి 15 రోజులు అవుతున్న ఇంకా ఎస్సీ కాలనీలోని ఇల్లు వరద నీటిలోనే ఉండటం దుర్మార్గమని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఏవి ఆంజనేయులు, చేనుమోలు సైదులు అన్నారు. మండలంలోని జయంతిపురం గ్రామంలో గల ఎస్సీ కాలనీలో వరద నీటిలో ఉన్న ఇండ్లను గ్రామస్తులతో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంక 50 ఇండ్లు వరద నీటిలో ఉన్నాయని,,ఫ్యాక్టరీ క్వారీలు, చెరువు నుండి వస్తున్న ఈ వరద నీరు ఎటు వెళ్లకపోవడంతో ఈ పరిస్థితి దాపురించిందని అంతేకాకుండా ఈ నీళ్లలో కెమికల్ ఫ్యాక్టరీ నుండి రాత్రి వేళలో కెమికల్స్ నీరు వదలడం వల్ల బాధితులకు చర్మ సంబంధిత వ్యాధులు, విష జ్వరాలు, కాళ్లు పాచిపోవడం అంటివి జరుగుతున్నాయని అన్నారు. తక్షణమే అధికారులు స్పందించి ఈ ప్రాంతంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటుచేసి రోగ నిరోధక చర్యలు చేపట్టాలని అంతేగాక శాశ్వత ప్రాతిపదికన నీళ్లు కాలనీలోకి రాకుండా అడ్డుకట్టు వేయాలని ఉన్న నీళ్లను మోటార్లతో బయటికి తోడి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని లేకపోయినట్లయితే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కోటా కృష్ణ, గుగులోతు గోపి నాయక్, రావెళ్ల శేషు, దంతాల రాజేశ్వరి, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## వినాయకుని పూజ కార్యక్రమంలో బూరగడ్డ వేదవ్యాస్

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంతం వెంకట గజేంద్రరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రుల మహోత్సవాలు సందర్భంగా అత్యంత భక్తిశ్రద్ధలతో మచిలీపట్నం జిల్లా పోలీస్ కార్యాలయం ఎదురుగా మా మిత్ర బృందం తో కలిసి ఏర్పాటుచేసిన గణేష్ మండపంలో 9వ రోజు మాజీ డిప్యూటీ స్పీకర్ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేదవ్యాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి మండపం నిర్వహకుల పంతం వెంకట గజేంద్రరావు, వడ్లమూడి ప్రసాద్, చలమల శెట్టి రామకృష్ణ, తోట రంగనాథ్, అరిసె శ్రీహరి బాబు, శ్రీకాకుళం సుబ్బారావు, సన్నాల సూరిబాబు, కాగిత నాగరాజు, కొత్త గుండు రమేష్, పంతం మణికంఠ వారికి దృశ్యాలువాతో సత్కరించారు.

## బీజేపీ సభ్యత్వ నమోదు పరిశీలన



**నందిగామ, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ :** పట్టణంలో గాంధీ సెంటర్ లో సభ్యత్వ ప్రముఖ్ మునిగింది కామేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభ్యత్వం క్యాంప్ నమోదును జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ పరిశీలించారు. భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ సభ్యత్వాన్ని విజయవాడ నుంచి వచ్చి పరిశీలించి తగు సూచనలు చేసిన శ్రీరామ్ భారతీయ జనతా పార్టీ మీద ప్రధాని మోడీ మీద ఆంధ్రప్రదేశ్లో కూడా విపరీతమైన క్రేజ్ పెరిగిందని దాన్ని కార్యకర్తలందరూ సద్వినియోగం చేసుకొని ప్రజలను భారతీయ జనతా పార్టీ వైపు మరచి తద్వారా భారతీయ జనతా పార్టీ సభ్యత్వాన్ని పెంచి ఆంధ్రప్రదేశ్లో భారతీయ జనతా పార్టీని ప్రథమ స్థానంలో నిలపాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి మాదాల రమేష్, నందిగామ సభ్యత్వం ఇంచార్జ్ కాకాని తరుణ్, నందిగామ జగ్గయ్యపేట సభ్యత్వం ఇన్చార్జి పోరుగని నరసింహారావు జిల్లా అధికార ప్రతినిధి కేదార్నాథ్ శర్మ, అసెంబ్లీ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య కొత్త సాంబశివరావు, కటుకూరి సుందర్రావు పసుపులేటి శ్రీనివాసరావు, గోనెల సత్యనారాయణ మొక్కపాటి నరసింహారావు, రావూరి రమేష్, నరేంద్ర, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధి బాధిత బాలుడికి మైత్రీ ఆర్థికసాయం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్థానిక డ్రైవర్స్ కాలనీకి చెందిన బాలుడు శ్యామ్ సంతోష్ బందరు బాలాజీ విద్యాలయంలో 7వ తరగతి చదువుతున్నాడు. అయితే ఇటీవల తరచూ అనారోగ్యం పాలవుతుండడంతో హాస్పిటల్ లో చూపించగా బాలుని రెండు కిడ్నీలు ఫెయిల్ అయ్యాయని, దాని చికిత్స నిమిత్తం లక్షల్లో ఖర్చు అవుతాయని వైద్యులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న స్కూల్ యాజమాన్యం కొంత ఆర్థిక సాయం చేశారు. అలాగే మచిలీపట్నం బెల్ కంపెనీ ఉద్యోగులు, మైత్రీ ఫౌండేషన్ సంయుక్తంగా ఈరోజు బాలుని కుటుంబానికి 25,000 రూపాయిలు చెక్ అందించి ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. బాలాజీ విద్యాలయం లో జరిగిన ఈ కార్యక్రమంలో బాలుని తల్లితండ్రులు, బాలాజీ విద్యాలయం యాజమాన్యం మైత్రీ ఫౌండేషన్ చేసిన సహాయానికి ధన్యావాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైత్రీ ఫౌండేషన్ అధ్యక్షులు వేణు కుమార్, గౌరవ అధ్యక్షులు వరప్రసాద్,సభ్యులు కనకరాజు, రమణ, ఫణి, రీలాక్స్ ప్రసాద్,నిరంజన్ రావు, రహీమ్ మాస్టారు, ఆదిశేషు బెల్ కంపిణి ఉద్యోగులు ఆరిఫ్, మణిబాబు తదితరులు పాల్గొన్నారు.



## రూ.7కోట్ల70 లక్షలను పవన్‌కి అందించిన వై.వి.బిరాజేంద్రప్రసాద్

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్‌కి వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి 7 కోట్ల 70 లక్షల రూపాయలు విరాళాన్ని అందించడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఇటీవల కురిసిన అధిక వర్షాల కారణంగా సంభవించిన వరద ప్రభావిత ప్రాంతాలలో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు స్థానిక సంస్థల తరపున అండగా నిలవాలని ఆంధ్ర




ప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన ఇటీవల అత్యవసరంగా నిర్వహించిన జూమ్ మీటింగ్లో సమావేశమైన ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్, ఆంధ్రప్రదేశ్ సర్పంచ్ల సంఘం రాష్ట్ర కమిటీ నాయకులు ఒక నెల గౌరవ వేతనాన్ని ముఖ్యమంత్రి సహాయనిధికి ఇవ్వాలని తీర్మానించారు. అందులో భాగంగా సర్పంచులు ఎంపీటీసీలు ఎంపీపీలు, జడ్పిటిసిల ఒక నెల గౌరవ వేతనం ఏడు కోట్ల 70 లక్షలను రాష్ట్ర కమిటీ నాయకులతో కలిసి నేరుగా పవన్ కళ్యాణ్‌కి ముఖ్యమంత్రి సహాయనిధికి జమ చేయవలసిందిగా అంగీకార తీర్మాన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్‌ని కలిసిన వారిలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ వైవీబి రాజేంద్రప్రసాద్ నాయకత్వంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సీజే.కొండయ్య, లెనిన్ బాబు, రాష్ట్ర అధికార ప్రతినిధి గల్లా తిమోతి, గుంటూరు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కల్లూరి శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ళ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా సభ్యులకు అందుబాటులో లేని వీవోఏలు



**ఉద్యోగం చేసే ఊరు ఒక చోట ఉండే ఊరు మరొక చోట**

**గ్రామాల్లో పురుషుల వీవోఏలుగా ఉండొచ్చా..?**

**నిమ్మకు నీరెత్తినట్లు వ్యవరిస్తున్న వెలుగు అధికారులు**

**గ్రామాల్లో డ్వాక్రా సభ్యులపై అధికార పార్టీ నాయకుల పెత్తనం ఏమిటి ?**

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ :** మహిళలు అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మహిళలకు అండగా ఉంటూ బ్యాంకర్ల నుండి రుణాలు ఇప్పించి మహిళా సాధికారత దిశగా డ్వాక్రా గ్రూప్లు ఏర్పా టు చేయడం జరిగింది. దీనిలో భాగంగా ప్రభుత్వం వివోఏ లను నియ మించడం జరిగింది. డ్వాక్రా మహిళలకు రుణాలు తీసుకోవడానికి కాని డ్వాక్రా గ్రూపులకి సంబంధించి గాని, డ్వాక్రా సభ్యులు ఏ ఇతర విషయాల్లో ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం వివోఏ ల ద్వారా పనులు సులభతరంగా అయ్యేవిధంగా వారిని నియమించడం జరిగింది. కాని వివోఏ లు డ్వాక్రా సభ్యులకు అందుబాటులో లేకుండా వారిని అన్ని విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారనే వినికిడి. అధికార యంత్రంగా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా వారితో మమైకమై డ్వాక్రా సభ్యులను ఇబ్బందులకు గురి చేస్తున్నారనే విషయం ప్రజల్లో చకర్లు కొడుతున్నాయి. చర్యలు తీసుకోవాల్సిన అధికారులే నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవరిస్తున్నారని సభ్యులు వాపోతున్నారు. దీనికి తోడుగా ఈ విషయాలు ఏమి పట్టించుకోకుండా డ్వాక్రా వీవోఏలు అధికారం పార్టీ నాయకులను అడ్డం పెట్టుకొని వారు ఆడిందే ఆట పాడిందే పాటగా మారిపోయింది.

డ్వాక్రా సభ్యులకి, అధికార పార్టీ నాయకులకు ఏమన్నా సంబధాలు ఉన్నాయా? ప్రభుత్వం నుండి అలాంటి జి.ఓ ఏమైనా ఉన్నదా? డ్వాక్రా సభ్యులపై నాయకుల పెత్తనమేమిటి అని సభ్యులు కన్నీరు పర్యాంతమౌతున్నారు. కొన్ని గ్రామాల్లో వివోఏలు పురుషులు ఉద్యోగం చేయడం ఏమిటి అని సభ్యులు ప్రశ్నిస్తున్నారు. మహిళలు డ్వాక్రా సభ్యులైతే వీవోఏలు ఎన్నుకోబడతారు కానీ పురుషులు వివోఏ లు ఉండటా నికి ఎలాంటి జి.ఓ లేదని వారిని అధికార పార్టీ నాయకులు నియమిం చుకున్నారని డ్వాక్రా సభ్యులు విమర్శలు గుప్పిస్తున్నారు. కొంతమంది వివోఏ లు ఉద్యోగం ఒక ఊరిలో నివాసం మరొక ఊర్లో ఏర్పాటు చేసుకొని డ్వాక్రా సభ్యులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలో బూద వాడ,పోచంపల్లి గ్రామాలకి చెందిన వివోఏ లు బూదవాడ, పోచంపల్లి గ్రామాల్లో విధులు నిర్వహిస్తూ మరోక గ్రామాల్లో నివాసం ఉంటున్నారని డ్వాక్రా సంఘాల వారు ఆరోపిస్తున్నారు. సొంత ఊర్లో లేకుండా వేరే ఊర్లో నివాసం ఉండే వివోఏ లను విధుల నుంచి తప్పించి సొంతం ఊరిలో ఉండే వాళ్ళకి ప్రాధాన్యత కల్పించాలని ఉన్నత అధికారులను, జిల్లా వెలుగు,మండల వెలుగు అధికారులను డ్వాక్రా సభ్యులు కోరుతున్నారు.

# వరద బాధితుల కోసం 'దివీస్' యాజమాన్యం 15 కోట్ల విరాళం

**ఏపీకి నారా లోకేష్ ద్వారా రూ.5 కోట్లు**

**అక్షయ పాత్రకు రూ.5 కోట్లు, తెలంగాణ సీఎం 5 కోట్లు**

**దివిస్ ఎండీ మురళి దివి**

**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** ఇటీవల తెలుగు రాష్ట్రాలలో సంభవించిన వరదల నేపథ్యంలో ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రజలను ఆదుకునేందుకు సామాజిక బాధ్యతగా విరాళాలు అందించాలని ఇచ్చిన పిలుపుమేరకు దివీస్ లేబరేటరీస్ యాజమాన్యం ఉభయ తెలుగు రాష్ట్రాలకు 15 కోట్ల విరాళం అందించినట్లు దివిస్ లేబొరేటరీ మేనేజింగ్ డైరెక్టర్ మురళి దివి తెలిపారు. వరద ముంపు వార్త వినగానే 5 కోట్లు వరద బాధితులకు తక్షణ సహాయంగా విజయవాడ నగరం, పరిసర ప్రాంతాలలో వరద ముంపుకు గురైన ప్రాంతాలలో బాధితులకు ఆహారం అందించేందుకు సైతం 16 లక్షల ఆహార పొట్లాల పంపిణీ నిమిత్తం అక్షయ పాత్ర ఫౌండేషన్ కు 5 కోట్ల రూపాయలను ఫౌండేషన్ కి ఇవ్వడం జరిగిందని మరో రూ. 5 కోట్ల విరాళం చెక్కును దివిస్ సంస్థ సిఇఒ డాక్టర్ కిరణ్ దివి ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కు హైదరాబాదులోని స్వగృహంలో అందజేశారు. ఈ సందర్భంగా మురళి దివి మాట్లాడుతూ దివిస్ లేబరేటరీ యాజమాన్యం తెలుగు రాష్ట్రాలలో ప్రకృతి విపత్తులు సంభవించిన ప్రతి సందర్భంలోనూ స్వచ్ఛందంగా విరాళాలు అందజేసిందని గుర్తు చేశారు. ఇటువంటి ఆందోళనకర విపత్తులు సంభవించిన సందర్భంలో ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో సాయం అందించాలని ఆకాంక్షించారు. వరద బాధితులు వీలైనంత వేగంగా సాధారణ జీవితం గడిపేందుకు ఆంధ్రప్రదేశ్



ప్రభుత్వం చేపడుతున్న చర్యలు అభినందనీయమన్నారు. మరింత మంది మానవతావాదులు కష్టకాలంలో ఉన్న బాధితులను ఆదుకునేందుకు వారి వారి ఆర్థిక సహాయం ప్రభుత్వానికి అందించేందుకు ఇదే సరైన సమయమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సైతం 5 కోట్ల విరాళాన్ని ప్రకటించి, సంబంధిత చెక్కును సిఇఒ డా. కిరణ్ దివి రాష్ట్ర ముఖ్యమంత్రికి రేవంత్ రెడ్డి కి అందజేసినట్లు మురళి దివి తెలిపారు.

# నిరంకుశత్వ ధోరణి సహించం : జన సైనికులు

**నూజివీడు, మేజర్ న్యూస్:** పార్టీ నిర్వాహణలో నిరంకుశత్వ ధోరణి సహించేది లేదని జనసైనికులు బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. ఈ మేరకు నూజివీడు పట్టణంలోని ద్వారకా థియేటర్ సమీపంలో ఉన్న జనసేన కార్యాలయంలో ఆదివారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేనపార్టీ అధికార ప్రతినిధి మరీదు శివరామకృష్ణ మాట్లాడుతూ నూజివీడు నియోజకవర్గ సమన్వయకర్తగా చెప్పుకునే బర్మా ఫణిబాబు ధోరణి పూర్తిగా నిరంకుశత్వంతో ఉన్నదని దుయ్యబట్టారు. ఇటీవల ఆగిరిపల్లి గ్రామంలో జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకల సందర్భంగా రాత్రివేళ నిలిపి ఉంచిన కారుకి ఉన్న జనసేన జెండాపై మూత్ర విసర్జన సంఘటన సంచలనంగా మారటం అందరికీ తెలుసు అన్నారు. ఈ సంఘటనకు ప్రధాన కారకుడైన వైసీపీనేత హర్ష మూత్ర విసర్జన చేసినట్లు సిసి పుటేజ్ ద్వారా తెలిసిందన్నారు. ఈ సంఘటనలో సదరు వ్యక్తిపై మూత్ర విసర్జనకు సంబంధించి ఫిర్యాదు చేయాలి కానీ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని పోలీసులపై ఒత్తిడి తీసుకురావడం సబబైన చర్య కాదన్నారు. ఇలాంటి చర్యలకు నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త బర్మా ఫణిబాబు ప్రోత్సహించటంతో పార్టీ పరువు, ప్రతిష్ట



మంట కలిశాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత కాలంలో వైసిపి అక్రమ కేసులు బనాయించడంతో తానే బాధితుడిగా అలుపెరుగని పోరాటం చేశానన్నారు. ఎలాంటి అక్రమ కేసులకు పాల్పడవద్దని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశించినప్పటికీ, వారి ఆదేశాలను బేఖాతరు చేయకుండా ఇక్కడ కూడా అక్రమ కేసులు పెట్టడంతోనే పార్టీ పరువు క్షేత్రస్థాయిలో మంట కలుస్తోందన్నారు. ఈ విషయమై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు పూర్తిగా వివరించామన్నారు. త్వరలోనే నూజివీడు నియోజకవర్గంలో పార్టీ సమన్వయకర్త వ్యవహార శైలిపై ప్రక్షాళన చేస్తామని అధినేత పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. పార్టీ ఆవిర్భావం నుండి జెండా పట్టిన కార్యకర్తలను కాదని, వైసిపి గెలుపు కోసం కృషి చేసిన కొందరు కుహనా నాయకులను పక్కన కూర్చోబెట్టుకొని అవాకులు చవాకులు పేలడం సరైన పంథా కాదన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల వాస్తవ సమస్యలను తెలుసుకుని, పార్టీ కార్యకర్తల అభివృద్ధి కోసం కృషి చేసే వ్యక్తి నాయకుడు అవుతాడు కానీ, నాలుగు గోడల మధ్య ఉండి మాటలను ప్రచారం చేసే వ్యక్తి ఎప్పటికీ నాయకుడు కాబోడన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు యర్రంశెట్టి రాము, పార్టీ మహిళా నాయకురాలు రంగు ధనలక్ష్మి, నాయకులు మమ్మలనేని సునీల్ కుమార్, బందారు రాజు, తదితరుల పాల్గొన్నారు.

# మోటారు సైకిళ్లు చోరీ ఘటనలో ఆరుగురు అరెస్ట్




నూజివీడు, మేజర్ న్యూస్: నూజివీడు మండల పరిధిలో మోటార్ సైకిళ్లు చోరీ సంఘటనకు సంబంధించి ఆరుగురు నిందితులను అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు నూజివీడు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ తెలిపారు. నూజివీడు రూరల్ పోలీస్ స్టేషన్ లో ఆయన పాత్రికేయులతో ఆదివారం మాట్లాడుతూ రూరల్ మండలంలో ఇటీవల రైతుల భూములలో డ్రిప్ ఇరిగేషన్ పైపుల చోరీ కేసుకు సంబంధించి విచారణ నిర్వహిస్తుండగా మోటారు సైకిళ్లు చోరీ ఘటన వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు. మండలంలోని రావిచర్ల గ్రామపరిధిలో గల కాటా వద్ద వాహనాల సాధారణ తనిఖీలు నిర్వహిస్తుండగా మోటారు సైకిళ్లు చోరీ నిందితులను అదుపులోకి తీసుకు న్నట్లు తెలిపారు. ఆగిరిపల్లి గ్రామానికి చెందిన షేక్ ఖలీషా, షేక్ మస్తాన్, నిడమర్తి గుణశేఖర్ అలియాస్ పండు, షేక్ బాజీ, షేక్ నాగూర్ భాష, శిలారపు దిలీప్ వ్యసనాలకు అలవాటు పడి జల్సాలు చేస్తున్నట్లు తమ విచారణలో తేలిందన్నారు. జల్సా జీవితాలకు సరిపోను డబ్బుల కోసం దొంగతనాలు చేసి వచ్చే సొమ్ముతో జల్సా జీవితాన్ని కొనసాగిస్తున్నట్లు తేలిందన్నారు. నూజివీడు పట్టణ కుమార్, నూజివీడు, ఆగిరిపల్లి, వీరవల్లి, విస్సన్నపేట, ఏ కొండూరు, మైలవరం మండలాల పరిసర ప్రాంతాలలో రోడ్డు పక్కన పార్కింగ్ చేసిన మోటారు సైకిళ్లను దొంగిలించి, వాటి విడిభాగాలను విజయవాడలోని గురునానక్ కాలనీకి చెందిన పామర్తి సతీష్ అనే వ్యక్తికి అమ్ముకొని సొమ్ము చేసుకుని వచ్చే డబ్బుతో జల్సాలకు ఖర్చు పెడుతున్నట్లుగా విచారణలో నిందితులు తెలిపినట్లు చెప్పారు. పొలాలలో రైతులు వినియోగించే ప్లాస్టిక్ డ్రిప్ ఇరిగేషన్ పైపులను దొంగిలించి ఆటోలో వేసుకుని ఆగిరిపల్లి మండలం నెక్కలం గొల్లగూడెం గ్రామంలో విజ్జి విజయ్ అనే వ్యక్తికి కేజీల లెక్కన అమ్ముకొని వచ్చే డబ్బుతో జల్సాలను కొనసాగిస్తున్నట్లు నిందితులు తెలిపారన్నారు. ఏలూరు జిల్లా ఎస్పీ కే ప్రతాప్ శివ కిషోర్ పర్యవేక్షణలో, ఏలూరు డిఎస్పి, నూజివీడు ఇన్చార్జి డిఎస్పి డి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్లు వివరించారు. దొంగిలించిన పది మోటార్ సైకిళ్ళు, ప్లాస్టిక్ డ్రిప్ పైపులు, నేరానికి ఉపయోగించిన ఒక ఆటోను రికవరీ చేయడం జరిగిందన్నారు. దొంగిలించిన వాటి విలువ సుమారు 4.50 లక్షల రూపాయలు విలువ ఉంటుందని అంచనా వేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో రూరల్ ఎస్సై లక్ష్మణ బాబు పాల్గొన్నారు.

# ఏకీకృత సర్వీసు రూల్స్ అమలుపరచండి

**మేనేజ్మెంట్ వారి పదోన్నతులు కల్పించండి.**

**మండలపరిషత్ ఉపాధ్యాయుల సర్వీస్ ,ఇతర అధికారాలను ఎమ్. ఈ. ఓ.-2 ల కు బదలాయించండి.**

**ప్రభుత్వానికి నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి**

విజయవాడ, మేజర్ న్యూస్ : ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీసు రూల్స్ ద్వారా పదోన్నతులు కల్పించాలని, అమలు చేయాలని అందుకు ప్రభుత్వం కృషి చేయాలని, అప్పటివరకూ మేనేజ్మెంట్ వారి పదోన్నతులు కల్పించి, మండలపరిషత్ ఉపాధ్యాయుల సర్వీస్ ,ఇతర అధికారాలను ఎమ్. ఈ. ఓ.-2 ల కు బదలాయించాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కరణం హరికృష్ణ మరియు మాగంటి శ్రీనివాస్ రావులు ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి సర్వీస్ నిబంధనలు అమలు సాధ్యం కాని పక్షంలో మేనేజ్మెంట్ వారి పదోన్నతులు కల్పించాలని విన్నవించింది. జిల్లా పరిషత్ ఉపాధ్యాయులను "బలి" తీసుకోవడమే పరమావధిగా ప్రభుత్వ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని ఆరోపించారు. జిల్లా పరిషత్ ఎంఈఓలను తప్పించేందుకు కుట్ర జరుగుతోందని విశదీకరించారు. లోకల్ బాడీ పరిధిలోని జిల్లా పరిషత్‌లో ఉపాధ్యాయులపై ప్రభుత్వ ఉపాధ్యాయుల అజమాయిషీ ఏంటని ప్రశ్నించారు. లోకల్ క్యాడర్ అని చెప్పుకుంటూ ఎన్నాళ్ళు? ఎన్నేళ్లు? జిల్లా పరిషత్ ఉపాధ్యాయులపై పెత్తనం చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్ మేనేజ్మెంట్ పరిధిలో గల పాఠశాలలకు మండల విద్యాశాఖ అధికారులుగా జిల్లా పరిషత్ ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు. జిల్లా పరిషత్ ఉపాధ్యాయులు ప్రభుత్వ పరిధిలోకి వచ్చారు తప్ప విలీనం కాలేదని గుర్తు చేశారు. లోకల్ బాడీ పరిధిలోని ఉపాధ్యాయులపై ప్రభుత్వ క్యాడర్ ఉపాధ్యాయుల పెత్తనం పెచ్చుమీరుతోందని వివరిస్తూ జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు ఎం.ఇ.ఓ.లుగా , డివైఇఓలుగా డీఈవోలుగా, జూనియర్ లెక్చరర్లుగా పదోన్నతులు రాకుండా గండి కొడుతూ పైశాచిక ఆనందం పొందుతున్నారని వెల్లడించారు. మరోపక్క జిల్లా పరిషత్ ఉపాధ్యాయులు చెందవలసిన డివైఇఓ, డీఈవో, జూనియర్ లెక్చరర్ల పదోన్నతులకు ఏ.డీ.లు లాబీయింగ్ తో లబ్ది పొందుతూ మోసం చేస్తున్నారని విశ్లేషించారు.ఇదే విధానం కొనసాగితే ఉపాధ్యాయ "ఆత్మగౌరవ ఉద్యమాన్ని"చేపట్టి, జిల్లా పరిషత్ ఉపాధ్యాయులను చైతన్య పరిచి మహోన్నత ఉద్యమాన్ని నిర్మిస్తామని తెలిపారు. 30 సంవత్సరాలుగా జిల్లా పరిషత్ ఉపాధ్యాయులు మోసపోతున్నారని తెలియ చెప్పారు. యూనిఫైడ్ సర్వీస్ రూల్స్ వచ్చేవరకు మేనేజ్మెంట్ వారి పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు.

# కోళ్లకు విషం పెట్టి చంపిన గుర్తు తెలియని వ్యక్తులు

**జీవనోపాధి కోల్పోయి బోరున విలపిస్తున్న వృద్ధురాలు - కోళ్ల విలువ సుమారు రూ.30 వేలకు పై మాటే**



ఘంటసాల మేజర్ న్యూస్ : నోరు లేని జీవాలైన కోళ్లకు విషం పెట్టి చంపిన సంఘటన ఘంటసాల మండలం చిలకలపూడి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. బాధితులు అందించిన వివరాల మేరకు చిలకలపూడి గ్రామానికి చెందిన కొణతం వెంకటేశ్వరమ్మ పదేళ్ల క్రితం భర్త చనిపోవడంతో వచ్చే ప్రభుత్వ పెన్షన్తో పాటు కోళ్లను పెంచుకుంటూ జీవనం సాగిస్తుంది. కుమారులు ఉండగా వారు జీవనం కోసం వివిధ ప్రాంతాల్లో ఉంటుండగా వెంకటేశ్వరమ్మ నాటు కోళ్లు పెంచుకుంటూ బ్రతుకు బండి సాగిస్తుంది. అయితే ఆదివారం ఉదయం కోళ్లను బయటకు విడిచి పెట్టగా బయటకు వెళ్లిన కోళ్లు కొన్ని గంటల్లోనే ఆకస్మాత్తుగా ఒకదాని తర్వాత ఒకటి సుమారు రూ.30 వేలకు పైగా విలువైన 15 కోళ్లు చనిపోగా ఏడు కోళ్లు మాత్రం ఇంటి పరిసరాల్లో చనిపోగా మిగిలిన కోళ్లు జాడ కానరాలేదు. ఎవరి మీద ఆదారపడకుండా కోళ్లను పెంచుకుంటూ ఒంటరిగా జీవనం సాగిస్తున్న తనకు జీవనాధారమైన కోళ్లను విషం పెట్టి చంపడంతో జీవనోపాధి కోల్పోయానంటూ వృద్ధురాలు ఏడుస్తున్న తీరు బాధకలిగిస్తుంది. గత 40 ఏళ్లుగా నుంచి కోళ్లు పెంచుకుంటున్నానని ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి ఎదురు కాలేదని, గతంలో ఓసారి ఇలాగే కోళ్లు చనిపోయాయని, మరలా ఈ రోజు కోళ్లు చనిపోవడంతో విష ప్రయోగంతోనే చనిపోయినట్లు అర్ధమయిందని వృద్ధురాలు వెంకటేశ్వరమ్మ ఆరోపిస్తుంది. ఈ సంఘటన పై పోలీసులకు కాని, ఇతర అధికారులకు కాని పిర్యాదు చేస్తే ఏమవుతుందో అని, కోళ్లను చంపిన వారు ఒంటరిగా ఉంటున్న తనను ఏమైనా చేస్తారేమో అని భయపడాల్సి వస్తుందని బాధితురాలు వెంకటేశ్వరమ్మ ఆందోళన చెందుతున్నట్లు చెప్పారు. అధికారులు, పెద్దలు జోక్యం చేసుకుని కోళ్ల విష ప్రయోగంతో చనిపోవడానికి కారణమైన వారికి తగిన బుద్ధి చెప్పాలని వేడుకుంటుంది.

## ఎమ్మెల్యేని కలిసిన పులిగడ్డ సొసైటీ భూముల రైతులు



చల్లపల్లి, మేజర్ న్యూస్: మండలంలోని పులిగడ్డ సొసైటీ భూముల రైతులు ఆదివారం ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాదును కలిశారు. ఐదు సొసైటీల పరిధిలో 250 ఎకరాలలో కూరగాయలు, వరి పంటలు ఈ వరదలకు నష్టపోయినట్లు తెలిపారు. ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం వచ్చేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. సమస్యను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఆర్డీఓ దృష్టికి ఫోన్ ద్వారా తీసుకువెళ్లారు. కార్యక్రమంలో పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, ఉప సర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు విస్తృత సహాయ సహకారాలు అందిస్తుండటం అపూర్వం



చల్లపల్లి, మేజర్ న్యూస్: అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపు మేరకు దాతలు స్పందిస్తూ వరద బాధితులకు విస్తృత సహాయ సహకారాలు అందిస్తుండటం అపూర్వమని ఎమ్మెల్యే తనయులు, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. ఆదివారం సాయంత్రం అవనిగడ్డ గ్రామ పంచాయతీ పరిధిలో పులిగడ్డ ఏరియాలో ఉన్న వసుమట్లలో వరద బాధితులకు పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ చొరవతో ఆయన బావ, విజయవాడ రీచ్ ఆల్ నేషన్స్ చర్చ్ సంస్థ అద్దంకి కరుణకుమార్ సత్య వేదం శాస్త్రి బృందం వారి ఆర్థిక సహాయం రూ.లక్ష విలువ చేసే నిత్యవసర సరుకులను మండలి వెంకట్రామ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, ఉపసర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరావు, మండలి దినేష్, పెద్దలు మండలి శేషు, మండలి రామ్మోహనరావు, జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మండలి శివప్రసాద్, జనసేన పార్టీ నాయకులు మండలి సుధీర్, మండలి బలరామ్, నాయకులు మండలి శివ, కూనపరెడ్డి సత్యనారాయణ, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## చవితి వేడుకల్లో పారిశ్రామిక వేత్త విక్కుర్తి శ్రీనివాస్



చల్లపల్లి, మేజర్ న్యూస్: ప్రజలందరూ అష్టైశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని ప్రముఖ పారిశ్రామిక వేత్త విక్కుర్తి శ్రీనివాసరావు అన్నారు. ఘంటసాల మండలం శ్రీకాకుళం గ్రామంలోని కృష్ణా కరకట్ట మీద శ్రీవినాయక స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయ చవితి వేడుకల్లో పారిశ్రామిక వేత్త విక్కుర్తి శ్రీనివాసరావు ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా 9వ రోజు జరిగిన పూజా కార్యక్రమాల్లో విక్కుర్తి శ్రీనివాసరావు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కరకట్ట పై వినాయక చవితి ఉత్సవాల విగ్రహం కొరకు, అన్న సమారాధనకు విక్కుర్తి శ్రీనివాస్ రూ.25,116లు విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. అనంతరం భక్తులకు జరిగిన అన్న సమారాధన కార్యక్రమాన్ని పారిశ్రామిక వేత్త విక్కుర్తి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం పరిసర ప్రాంత ప్రజలతో పాటు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత





**పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో పర్యావరణ హిత సమాజ స్థాపనకు కృషి**

**దూండీ వినాయకుడిని దర్శంచుకున్న జనసేన రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్**

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరు పర్యావరణ హిత కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్ అన్నారు. మనం సంప్రయదాబద్ధంగా చేసుకునే పండుగలు, పర్వదినాల్లో సైతం కాలుష్య కారకాలకు దూరంగా ఉండాలని సూచించారు. వినాయక మహోత్సవాల్లో భాగంగా ఆదివారం విజయవాడ, భవానిపురంలో ఏర్పాటు చేసిన దూండీ వినాయకుడిని (భారీ మట్టి గణపతి) రాజేష్ సతీ సమేతంగా దర్శించుకున్నారు. ఉత్సవ నిర్వహణ కమిటీ వారు సాదరంగా ఆహ్వానం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

తీర్థప్రసాదాలు ఇచ్చి, దుశ్శాలువాలతో సత్కరించారు. భారీ మట్టి విగ్రహ ఏర్పాటుతో వినాయక ఉత్సవాలు నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను రాజేష్ అభినందించారు. వరదలు వచ్చినా, దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా చేసిన ఏర్పాట్లు అద్భుతమన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు తర్వాత ప్రజల్లో పర్యావరణం పట్ల బాధ్యత పెరిగిందనీ, ప్లాస్టిక్ రహిత సమాజానికి ప్రజలంతా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# వరద బాధితులకు విస్సన్నపేట వ్యాపారస్తులు సహాయం






**విస్సన్నపేట చాంబర్ ఆఫ్ కామర్స్ రూ.2 లక్షల విలువ చేసే నిత్యవసరాలు అందజేత**

**ఎమ్మెల్యే తాతయ్యకు అందజేసిన చాంబర్ నేతలు**

**ప్రత్యేక వాహనంలో తీసుకువచ్చి జగ్గయ్యపేటలో అందజేత**

జగ్గయ్యపేట, సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్: జగ్గయ్యపేట ప్రాంత వరద బాధితు లకు విస్సన్నపేట చాంబర్ కామర్స్ రూ.2 లక్షల విలువ చేసే నిత్యావసర వస్తువులను ఆదివారం జగ్గయ్యపే టలో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్యకు ఆయన నివాసంలో అందజేశారు. ఇటీవల వచ్చిన వరదలు, తుఫాన్ ప్రభావం వల్ల జగ్గయ్యపేట ప్రాంతం లో అనేక గ్రామాలు ముంపుకు గురై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న విస్సన్నపేట చాంబర్ ఆఫ్ కామర్స్ పెద్ద హృదయంతో స్పందించి ఇక్కడ బాధితులను ఆదుకునేందుకు వ్యాపారులను స్పందించాలని కోరగా వారికి తోచిన విధంగా సహాయాన్ని అందించారు. సుమారు రూ.2లక్షల విలువ చేసే బియ్యం నూనె ప్యాకెట్లు, బట్టలు, దుప్పట్లు బ్రెడ్ ఇతర బేకరీ ఐటమ్స్, వాటర్ బాటిల్స్ ను ప్రత్యేక వాహనంలో తీసుకొని వచ్చి ఆదివారం ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్యకు ఆయన నివాసం లో అందజేశారు. వరద బాధిత ప్రాంతాలలో బాధితులకు వాటిని పంపిణీ చేయాలని ఆయన్ను కోరారు. ఈ సందర్భంగా మానవ త్వం, పెద్ద మనసుతో జగ్గయ్యపేట ప్రాంత బాధితులను ఆదుకునేందు కు నిత్యవసరాలు అందజేసిన విసన్నపేట వ్యాపారులకు ప్రజల తరపున శ్రీరాం తాతయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో విస్సన్నపేట చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు కుక్కడపు శ్రీరాంబాబు, కుక్కడపు లడ్డు, చెరుకు విజయ్, జగ్గయ్యపేటకు చెందిన ఎల్ఐసి ఏజెంట్ ఉప్పు టూరి రామకృష్ణ, జగ్గయ్యపేట మండల టిడిపి అధ్యక్షుడు కట్టా వెంకట నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# భావితరాల కోసం తలోక చిన్న మొక్క నాటండి



**మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** తాగు సాగునీటి ప్రాజెక్టులతో నవభారత నిర్మాణానికి సేవలు అందించిన గొప్ప ఇంజనీర్ భారతరత్న అవార్డు గ్రహీత మోక్ష గుండం విశ్వేశ్వరయ్య జయంతిని ఇంజనీర్స్ డే పురస్కరించుకుని వెలుగు ఫౌండేషన్ చైర్మన్ చందమామ బాబు ఆధ్వర్యంలో ఆదివారం ఈడేపల్లి మున్సిపల్ పార్కులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ ఇంజనీర్ రాయపాటి మురళీధర్ ను మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ సి.హెచ్ బాపిరాజు జిల్లా గ్రంథాలయ సమస్త మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర నాయకులు, పి. వి. ఫణి కుమార్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ బాపిరాజు మాట్లాడుతూ ఇంజనీర్ రంగంలో భారతరత్న అవార్డు గ్రహీత. మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని గుర్తు చేసుకుంటూ మన ఇంజనీర్స్ ను సత్కరించుకోవడం మనందరికీ గర్వకారణం అన్నారు. ప్రభుత్వం పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టిందని ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని మున్సిపల్ కమిషనర్ బాపిరాజు ప్రజలకు సూచించారు.సామాజిక బాధ్యత తో వెలుగు ఫౌండేషన్ చేపట్టిన ఈ కార్యక్రమం హర్షనీయం అన్నారు. ఏదో ఒక కార్యక్రమం ద్వారా మొక్కల నాటి వాటిని సంరక్షించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ మున్సిపల్ పార్క్ ఆవరణలో పెద్ద ఎత్తున మొక్కలను నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మైత్రి ఫౌండేషన్ అధ్యక్షులు వేణు కుమార్ చలమల శెట్టి పోతురాజు, డాక్టర్ బొల్లా ప్రసాద్, కాళీపట్నం రఘు, కోనకళ్ళ భాను, వెలుగు ఫౌండేషన్ సభ్యులు జి.వసంతరావు ఎస్ నాంచారయ్య ఎస్ హరి రామకృష్ణ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మానవసేవే మాధవసేవ

- **అమ్మానాన్న సోషల్ సేవ ఫౌండేషన్ సేవలు అభినందనీయం**
- **దుప్పట్లు, చీరలు అందించిన పెనుగంచిప్రోలు ఎస్సై అర్జున్**



**పెనుగంచిప్రోలు, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్:** మండలంలోని కొనకంచి గ్రామంలో అమ్మానాన్న సోషల్ సేవ ఫౌండేషన్ అనిగండ్లపాడు వారి ఆధ్వర్యంలో వికలాంగులకు, అనాధలకు వృద్ధులకు, దుప్పట్లు చీరలు స్థానిక పెనుగంచిప్రోలు ఎస్సై అర్జున్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఈ ఫౌండేషన్ వారి అధినేతను ముందుగా మనంగా అభినందించాలన్నారు. ప్రజలకి సేవ చేసే భాగ్యం అందరికీ రాదని, ఎన్ని పుణ్యాలు చేసుకుంటే ఆ మహాభాగ్యం మనకి వరిస్తుందని ఆయన అన్నారు. మానవసేవే మాధవసేవ అని కృష్ణుడు భగవద్గీతలో చెప్పారని అనాధలకు, వికలాంగులకు, వృద్ధులకు సేవ చేస్తే భగవంతుడికి సేవ చేసినట్లేనని అని అన్నారు. మనకు ఉన్న దానిలో కొంతమేర ప్రజాసేవ చేయాలని అనాధలకు, వికలాంగులకు, వృద్ధులకు ఇలాంటి సేవ చేస్తే అది దేవుడికి సేవ చేసినట్లేనని అన్నారు. ప్రతి ఒక్కరూ అమ్మానాన్న సోషల్ సేవా ఫౌండేషన్ వారిని ఆదర్శంగా తీసుకోవాలని మీకు దగ్గరలో ఉన్న అనాధలకు, వికలాంగులకు, వృద్ధులకు ఇలాంటి సేవ చేసి మంచి పేరు ప్రఖ్యాతలు గడించాలని ఆయన అన్నారు. ఈ సేవ ఫౌండేషన్ వారు ద్వారా నాకు ఆ సేవా చేసే అవకాశాన్ని కలిగించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవ ఫౌండేషన్ ప్రతినిధులు, అనాధలు, వికలాంగులు, వృద్ధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రేషన్ బియ్యం నిల్వలను పట్టుకున్న పోలీసులు



**నందిగామ, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని పరిటాల గ్రామ శివారులో శ్రీ లక్ష్మీ రైస్ మిల్లులో అక్రమంగా నిల్వ ఉన్న 600 బస్తాల రేషన్ బియ్యాన్ని కంచికచర్ల ఎస్సై పట్టుకున్నారు. కార్డ్ దారుల నుండి ఈ రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి భారీ నిల్వలు ఉంచి వీటితోపాటు వరద బాధితులకు ఇచ్చిన రేషన్ బియ్యం కూడా అక్రమంగా రవాణా చేయటానికి సిద్ధంగా ఉండగా సమాచారం తెలుసుకున్న ఎస్సై రేషన్ బియ్యం నిల్వపై దాడులను నిర్వహించి ఒక వ్యక్తిని అదుపులో తీసుకున్నారు.ఈ రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి సాంబమసురు బియ్యంలో కలిపి భారీ అమ్మకాలు జరుగుతున్నట్లుగా పోలీసులు విచారణలో పేర్కొన్నారు.


విలేకరులు కావలెను

సూర్య దినపత్రిక నందు

కంచికచర్ల, చందర్లపాడు,

ఇబ్రహీంపట్నం, వీరులపాడు మండలాల్లో

పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో

ఫోన్ : 9642 980 999